కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష

- మునుగోడు ఎంపీపీ స్వామి యాదవ్
- పలు మండలాల్లో బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం

మునుగోడు, నవంబర్ 3 : సీఎం కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్ అన్నారు. మండలంలోని రావిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ,అభివృద్ధి పథకాలు, మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరించారు. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని,ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించుకొని మునుగోడు నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగరేద్దామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు వరికుప్పల హనుమంతు, గుర్రం యాదయ్య, రెడ్డిమల్ల రాంశంకర్, సంపంగి నర్సింహ, ఉడుత శ్రీశైలం, ఉడుత సత్తయ్య, మాడుగుల కృష్ణ, రెడ్డిమల్ల వెంకటేశ్, సంపంగి చిరంజీవి, మల్లయ్య, కోటి పాల్గొన్నారు.

మునుగోడు : రావిగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్

కూసుకుంట్ల గెలుపుతోనే అభివృద్ధి

మర్రిగూడ : మండలంలోని సరంపేటలో బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, అభివృద్ధి పథకాలను ప్రజలకు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కాల వెంకటేశ్ వివరించారు. కార్యక్రమంలో నాయకులు వెనమల్ల నర్సింహ, దామెర సత్తయ్య, వర్కాల యాదయ్య, ఎడ్ల మల్లేశ్, దామెర లింగయ్య, లక్ష్మయ్య, భిక్షం, హరికిషన్, సిరియాళ, మురళి, పాపయ్య పాల్గొన్నారు.

చండూరులో..

చండూరు, నవంబర్ 3 :ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితోనే మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ చండూరు పట్టణాధ్యక్షుడు భూతరాజు దశరథ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 6,9 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో, రాష్ట్రంలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాలు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోన్‌రెడ్డి యాదయ్య, నాయకులు భూత రాజు వెంకన్న, చిలుకూరి శ్రీనివాస్, తిరందాసు రామలింగం, యేశాల వీరేశం, పున్న సైదులు, పున్న వెంకటేశం, గుర్రం రాములు, గంజి వేణు పాల్గొన్నారు.

చండూరులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గట్టుప్పల్‌లో..

గట్టుప్పల్ : మండలంలోని అంతంపేట గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బీఆర్ఎస్‌కు అధికారం వస్తేనే అన్ని సంక్షేమ పథకాలు వస్తాయని లేదంటే బీజేపీ, కాంగ్రెస్‌లు వస్తే బీఆర్ఎస్ ప్రజా సంక్షేమానికి అమలు చేసిన పథకాలను తుంగలో తొక్కుతారన్నారు, బీఆర్ఎస్‌కు ప్రతి ఓటరు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు హనుమంతు, నాయకులు శంకరయ్య, నర్సింహ, అనిల్, వెంకటేశ్, వెంకులు, అంజయ్య, మల్లాచారి, వెంకటయ్య, ఎట్టయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ : సరంపేటలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కాల వెంకటేశ్, నాయకులు

గట్టుప్పల్ : అంతంపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రమేశ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న అమిత్‌రెడి

గుత్తా అమిత్‌రెడ్డి పరామర్శ

చిట్యాల, నవంబర్ 3 : చిట్యాల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దూదిమెట్ల మహేశ్ యాదవ్ తండ్రి రమేశ్ ఇటీవల మృతి చెందాడు దాంతో గుత్తా మెమెరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి శుక్రవారం మహేశ్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కప్పల వెంకట్, చింతల సుధాకర్‌రెడ్డి, జాలకంటి రాజశేఖర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

అనురాగ్‌లో ముగిసిన టాస్క్ శిక్షణ తరగతులు

అనంతగిరి, నవంబర్ 3 : మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజినీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో ఫైథాన్ ప్రోగ్రామింగ్‌పై శుక్రవారం మూడ్రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు ప్రోగ్రామింగ్ ఎసెన్షియల్స్ ఇన్ ఫైథాన్ అంశంపై టాస్క్ ప్రతినిధి రాకేశ్‌రెడ్డి పర్యవేక్షణలో శిక్షణ కొనసాగింది. ప్రపంచవ్యాప్తంగా సాఫ్ట్‌వేర్‌కు ప్రాధాన్యం ఉందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శివప్రసాదరావు పాల్గొన్నారు.

కొనుగోళ్ల వివరాలు ట్యాబ్‌లో నమోదు చేయాలి

- డీఎస్ఓ వెంకటేశ్వర్లు

అయిటిపాముల ఐకేపీ కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఓ కాళిందిని

కట్టంగూర్, నవంబర్ 3 : కొనుగోళ్లు కేంద్రాల్లో ధాన్యం వివరాలను ప్రతి రోజు ట్యాబ్‌లో నమోదు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఓ కాళిందిని అన్నారు. మండలంలోని అయిటిపాములలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్‌డీఓ కాళిందినితో కలిసి సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోళ్లను వేగవంతం చేసి కాంటా వేసిన ధాన్యం బస్తాలను మిల్లర్లకు తరలించాలన్నారు. రైతులు తేమ శాతం 17 ఉండే విధంగా ధాన్యం అరబెట్టుకోవాలన్నారు. వారి వెంట సివిల్ సప్లయ్ డీటీ రాజకొండ జ్యోతి, ఏపీఎం చౌగోని వినోద, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.

దండు మల్కాపురం టెక్స్‌టైల్ పార్క్‌లో వస్త్ర తయారీని పరిశీలిస్తున్న అమెరికా ప్రతినిధులు

చేనేత కళలు భారతీయ సంస్కృతికి ప్రతిరూపాలు

చౌటుప్పల్ రూరల్, నవంబర్ 3: చేనేత హస్త కళలు భారతీయ సంస్కృతికి ప్రతిరూపాలు అని అమెరికా ప్రతినిధులు అన్నారు. చౌటుప్పల మండలం కొయ్యలగూడెంలో చేనేత వస్త్రాల తయారీని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు చేనేత కళను ప్రశంసించారు. అనంతరం దండు మల్కాపురం గ్రామంలోని టెక్స్‌టైల్స్ పార్క్‌లోని మిమి క్రాఫ్ట్ చేతివృత్తి వస్త్ర తయారీ కేంద్రాన్ని సందర్శించారు. వారి వెంట చేనేత కళాకారుడు దుద్యాల శంకర్, మిమి క్రాఫ్ట్ పేషన్ డిజైనర్ కృష్ణమూర్తి, అమెరికా ప్రతినిధులు ఇవియా టాండ్ మెండన్ పాల్గొన్నారు.

చిట్యాలలోని 2వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిరుమర్తికి మద్దతుగా ప్రచారం

చిట్యాల, నవంబర్ 3 : అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే చిరుమర్తి లింగయ్యనే మరోసారి గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం చిట్యాలలోని 2వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ముందుగా చిరుమర్తి లింగయ్య గెలుపును కాంక్షిస్తూ కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయూబ్ నగర్‌లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. చిరుమర్తి లింగయ్య చిట్యాల మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధిని వారు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ జడల అదిమల్లయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండె సైదులు, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, గుండెబోయిన సైదులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి జిట్ట చంద్రకాంత్, కౌన్సిలర్‌లు కోనేటి క్రిష్ణ, బెల్లి సత్తయ్య, నాయకులు సిలివేరు శేఖర్, గోధుమ గడ్డ జలంధర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నర్సింహ, ప్రవీణ్, శ్రీనివాసు, ముబిన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య

నేతి విద్యాసాగర్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

- ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య

నార్కట్‌పల్లి, నవంబర్ 3: ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేతి విద్యాసాగర్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడారు. నేతి విద్యాసాగర్‌ను నియోజకవర్గంలో ఎక్కడా తిరిగినా అడ్డుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో సిరిపంగి స్వామి, చింత సుధాకర్, అల్లె పరమేశ్, చింత సైదులు, మేడి శంకర్, నాగరాజు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల సంఘం మర్రిగూడ మండల కార్యవర్గం ఎన్నిక

మర్రిగూడ, నవంబర్ 3 : ఫొటోగ్రాఫర్స్ యూనియన్ మండల కమిటీని శుక్రవారం మండలకేంద్రంలో ఎన్నుకున్నారు.యూనియన్ మండలాధ్యక్షుడిగా మద్ది రాంబాబు, ఉపాధ్యక్షుడిగా పగడాల నగేశ్, ప్రధాన కార్యదర్శిగా పానగంటి తేజ, కార్యదర్శిగా మహమ్మద్ పాషా, కోశాధికారిగా వీసం గణేశ్, కార్యవర్గ సభ్యులుగా దిలీప్, మహేశ్,వినోద్ ఎన్నికైనట్లు యూనియన్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు బండి కిశోర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బకారం అశోక్ సాగర్ ప్రకటించారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు బ్రహ్మచారి, శేఖర్, చంటి పాల్గొన్నారు.